శ్రీకాంతాచారికి నివాళి

రామాయంపేట, డిసెంబర్ 3 : రామాయంపేట పట్టణంలోని శ్రీకాంతాచారి వర్ధంతి ఘనంగా జరిగింది. మంగళవారం పట్టణంలోని స్వర్ణకార సంఘం అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దివంగత శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీకాంతాచారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్‌చారి, పట్టణాధ్యక్షుడు కిష్టపురం రామకృష్ణ, పూనా రవీందర్, వేణుచారి, కిరణ్‌చారి, గుడికందుల రవి, ముత్యాల బాలచందర్,మురళి, బాలచందర్, ముకుందం,కిరణ్, యాదగిరి, శ్రీనివాసాచారి తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న రామాయంపేట స్వర్ణకార సంఘం నాయకులు

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

శివ్వంపేట, డిసెంబర్ 3 : ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ తనువు చాలించిన పెద్దకోళ్ల సంజీవ్ కుటుంబానికి అండగా ఉంటానని మాజీ జడ్పీటీసీ పబ్బమ హేశ్‌గుప్తా అన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేటలో పెద్దకోళ్ల సంజీవ్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు రూ. 10 వేల నగదును అందజేశారు. బొజ్యతండాలో అనారోగ్యంతో మృతిచెందిన రంజ్యా కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గ్రామకమిటీ అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, నాయకులు రామాగౌడ్, రాజిపేట వెంకటేశ్, వంజరి కొండల్, కుంట రాజు, పంబాల సంతోశ్, కుంట లింగం, చింతకింది పోచయ్య, గొల్య, చంద్రశేఖర్, సురేశ్, శ్రీను, గోపాల్ తదితరులు ఉన్నారు.

అభినందనల వెల్లువ

రామాయంపేట, డిసెంబర్ 3 : రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన సత్యనారాయణరెడ్డి కుమారుడు ధీరజ్‌రెడ్డి నేడు ఐపీఎస్‌గా మంగళవారం రామాయంపేట ప్రభుత్వ కళాశాలకు చేరుకున్నారు. ఇటీవల సివిల్ సర్వీస్‌లో ర్యాంకు సాధించి నేడు ఐపీఎస్ అధికారిగా నియమితులైనట్లు తెలిపారు. లెక్చరర్లు అందరూ ఆయనను అభినందించారు.

ఐపీఎస్ అధికారి ధీరజ్‌రెడ్డిని కలిసి అభినందిస్తున్న లెక్చరర్లు

అడవులను సంరక్షించాలి

చిన్నశంకరంపేట, డిసెంబర్ 3 : అడవులకు నిప్పుపెడితే వన్యప్రాణులు మరణిస్తాయని ఎంఈవో పుష్పవేణి తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేట పురవీధుల్లో అడవిలో అగ్నిప్రమాదం నివారణపై విద్యార్థులకు, పట్టణవాసులకు అటవీ సిబ్బందితో కలిసి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించారు.

కొండ చిలువ ప్రత్యక్షం

రామాయంపేట, డిసెంబర్ 3 : పట్టణంలోని ఏడీదుల ఎల్లమ్మ కాలనీ వద్ద కొండ చిలువ ప్రత్యక్షమైన సంఘటన మంగళవారం చోటుసుకుంది. కాలనీ వాసుల కథనం ప్రకారం.. దాదాపు పది మీటర్లు పొడవు ఉన్న కొండ చిలువ రోడ్డుపైకి రావడంతో కాలనీ వాసులు గమనించి రోడ్డుకు వచ్చి కొండచిలువను ట్రాక్టర్‌తో తొక్కించి చంపేశారు. కొండ చిలువ రెండు నెలలుగా ఏడీదుల ఎల్లమ్మ కాలనీతో బాటు వెంకటేశ్వర కాలనీ, హమాలీ కాలనీతో బాటు కేసీఆర్ కాలనీ వరకు తిరుగుతుంది. దీంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మంగళవారం రాత్రి కొండచిలువ చంపేయడంతో కాలనీల వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

చిన్నశంకరంపేట, డిసెంబర్ 3 : ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నశంకరంపేటలో పీహెచ్‌సీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆశలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఆదివారం అందరితో సమానంగా సెలవు ఇవ్వాలన్నారు. కనీసం ప్రసూతి సెలవులు ఇవ్వకుండా వారి జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవడం సరికాదన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీహెచ్‌వో యాదగిరికి వినతిపత్రం అందించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు దేవమ్మ, నాగమణి, ఊర్మిళ, కవిత,లలిత, సంతోష పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందిస్తున్న ఆశావర్కర్లు

ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

చిన్నశంకరంపేట, డిసెంబర్ 3 : చిన్నశంకరంపేట పట్టణంలోని పారిశ్రామిక వాడలో ఎండు గంజాయి అమ్ముతున్న బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్ తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేట ఠాణాలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పట్టణ శివారులోని పద్మనాభస్వామి గుట్టవద్ద ఓ వ్యక్తి గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై నారాయణ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించగా, ఓ వ్యక్తి బ్యాగు వేసుకొని అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. బ్యాగును పరిశీలించగా అందులో 512 గ్రాముల ఎండు గంజాయి లభించింది. సులువుగా డబ్బులు సంపాదించాలని గంజాయిని అమ్ముతున్నట్లు తెలిపారు. ఎస్సై నారాయణ, హెడ్‌కానిస్టేబుల్ నర్సింహులు, సిబ్బంది రాజశేఖర్, రాజు ఆంజనేయులు, వెంకటేశ్, విఠల్‌ను ఎస్సీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరు పర్చనున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న రామాయంపేట సీఐ వెంకట్ గౌడ్

బ్యాటరీ నిందితుల అరెస్టు

పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాటరీలు, ఆటోలు, మోటార్ సైకిల్

గజ్వేల్, డిసెంబర్ 3: జిల్లాలోని గజ్వేల్, కుకునూర్‌పల్లి, ములుగు, మెదక్ జిల్లా చేగుంట, శివంపేట, మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సెల్‌ఫోన్ టవర్ బ్యాటరీలు దొంగతనం చేస్తున్న నిందితులను గజ్వేల్ పోలీసులు నిఘా టెక్నాలజీ సాయంతో పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా లాల్‌గడి మలక్‌పేటకు చెందిన బదావత్ కృష్ణ, అతడి కుమారుడు అఖిల్ హైదరాబాద్‌లో ఉన్నారు. నాలుగు నెలల కింద అతడి బంధువులు అలియాబాద్‌కు చెందిన రమేశ్, శామీర్‌పేటకు చెందిన శంకర్, అలియాబాద్‌కు చెందిన సతీశ్ హైదరాబాద్‌కు పని నిమిత్తం వచ్చారు. వారితో సులభంగా డబ్బు లు సంపాదించాలనే ఉద్దేశంతో గతంలో సెల్ టవర్లకు సంబంధించిన బ్యాటరీలను బదావత్ కృష్ణ ట్రాన్స్‌ఫోర్టు చేసేవాడు. ఎవరూ లేని ప్రదేశంలో టవర్లు ఉంటాయని గమనించి బ్యాటరీలను దొంగలించారు. అందరూ కలిసి గజ్వేల్, కుకునూర్‌పల్లి, ములుగు, మనోహరాబాద్, శామీర్‌పేట, శివంపేట, శంషాబాద్, చేగుంట పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలు చేసి వాటిని తుర్కపల్లిలోని దుద్దెడ లింగం స్క్రాప్ దుకాణంలో అమ్మేవారు. వీరి నుంచి 23సెల్‌టవర్ బ్యాటరీలు, నాలుగు సెల్‌ఫోన్లు, మోటార్ సైకిల్, రెండు టాటా మేజిక్ ఆటోలతో పాటు నగదు రూ.98 వేలను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చాకచక్యంగా సెల్‌టవర్ బ్యాటరీ దొంగతనం నిందితులను గజ్వేల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులను పట్టుకున్న సీఐలు సైదా, ము త్యంరాజు, ఎస్సై యాదగిరి రెడ్డి, సిబ్బందిని అభినందించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, డిసెంబర్ 3 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఎస్‌హెచ్‌జీ మహిళలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద సిబ్బందికి ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతం మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతనలో సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎస్ఎస్‌జీ మహిళలు, వీధి వ్యాపారులు, ఇందిరా మహిళాశక్తి రుణాలకు సంబంధించిన జంబో చెక్కులను అందజేశారు. అర్హులైన పేదలకు ఇండ్లను నిర్మించుకోడానికి నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కమిషనర్ రామకృష్ణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ నయూమొద్దీన్, డిప్యూటీ డీఎమ్‌హెచ్‌వో సృజన, మెప్మా పీడీ ఇంద్ర, తహసీల్దార్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నర్సాపూర్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆకుల మంజులకు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు వంజరి శ్రీనివాస్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి, డిసెంబర్ 3 : సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన షేక్ అశోక్ గౌడ్ రూ. 60వేలు, వడ్ల వీరయ్యకు రూ. 13.500, నాగ్‌సానన్‌పల్లి వద్ది శేఖర్‌కు రూ. 14.500 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీటీసీ కిశోర్ గౌడ్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ప్రతాప్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలి

మెదక్ రూరల్, డిసెంబర్ 3 : దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా,శిశు, దివ్యాంగులు, వృద్ధుల శాఖ అధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఉత్తమసేవలు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అంగన్‌వాడీ చిన్నారులకు ఏక రూపదుస్తులు పంపిణీ చేశారు. నాయకులు అశోక్, స్వామి, రియాజుద్దీన్ ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, డిసెంబర్ 3 : దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సాహించాలని ఎంఈవో యాదగిరి అన్నారు. నస్కల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవానికి హాజరై మాట్లాడారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో బహుమతులు అందజేశారు. ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్.ఎంలు సత్యంరెడ్డి, సాగరిక, ఉపాధ్యాయ బృందం, ఐఈఆర్‌పీ రాజయ్య, దివ్యాంగ విద్యార్థులు ఉన్నారు.

రామయంపేటలో..

రామయంపేట, డిసెంబర్ 3 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రామాయంపేట భవిత కార్యాలయంలో దివ్యాంగులకు మండల వ్యాప్తంగా ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన దివ్యాంగ విద్యార్థులకు రామాయంపేట ఎంఈవో శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. హెచ్ ఎం నవాత్ ప్రమోద్, శ్రీనివాస్, ఐఈఆర్‌పీ శ్రీకాంత్, ఎంఐసీలు శ్రీకాంత్, సంతోష్, శంకర్, రాజు, రజిత ఉన్నారు.

బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, డిసెంబర్ 3 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో మండల స్థాయి దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో వెంకటేశం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పీజీ హెచ్‌ఎం రాజేశ్వర్, హెచ్‌ఎంలు విఠల్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్, డిసెంబర్3 : నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మార్సీలోని ఐఈడీ సెంటర్‌లో ఎంఈవో తారాసింగ్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బహుమతులను అందజేశారు. సీఆర్‌పీలు చారి, రూప, ఐఈడీ టీచర్లు స్వరూపా రాణి, పద్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాకే సర్వేలు చేస్తాం..

శివ్వంపేట, డిసెంబర్ 3 : తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాకే కొత్త సర్వేలు చేస్తామని మంగళవారం శివ్వంపేటలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆశవర్కర్లు మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు తాము పల్స్‌పోలియోలో విధులు నిర్వహిస్తే నేటికి రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదన్నారు. డబ్బులు ఇస్తున్నట్టు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇస్తున్నారు కానీ డబ్బులు రావడం లేదన్నారు. బిల్లులు రాక ఆందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రసీ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆశవర్కర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు నిర్మిల, వెంకటలక్ష్మి, మంజుల, లక్ష్మి, భూ లక్ష్మి, లావణ్య, బాషమ్మ, సరిత, సీహెచ్ అనూష, లక్ష్మి, అంజలి, పద్మ తదితరులు ఉన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

నిబంధనలు పాటించని థియేటర్ల యజమానులు

హుస్నాబాద్, డిసెంబర్ 3: హుస్నాబాద్ పట్టణంలోని సినిమా థియేటర్ల యజమానులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, థియేటర్లపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. థియేటర్లలో అగ్రిమాపక పరికరాలు కూడాలేవని, పరిమితికి మించి ప్రేక్షకులను థియేటర్‌లోకి అనుమతిస్తున్నారన్నారు. ఆర్డీవో అనుమతితో టికెట్ రేట్లను పెంచాల్సి ఉండగా తమ ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. పుష్ప సినిమా టికెట్లను థియేటర్ మొత్తం ఒకే ధరతో విక్రయిస్తున్నారని, అది కూడా అధిక ధరతో టికెట్లు అమ్ముతున్నందున వెంటనే అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో థియేటర్ల ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కౌడిపల్లి, డిసెంబర్3 : విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని రాష్ట్ర విద్యాకమిషన్ మెంబర్ జోత్స్న అన్నారు. మంగళవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌తో కలిసి కౌడిపల్లి మండల పరిదిలోని కొట్టాల, కౌడిపల్లి జడ్పీహెచ్ఎస్, గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్సీ

పడిపూజలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

మెదక్ అర్బన్, డిసెంబర్ 3 : మంజీరా నది తీరంలో అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మంగళవారం తన వ్యవసాయ క్షేత్రంలో మెదక్ అయ్యప్ప దేవాలయ, సమాజం గురుస్వాములు హరిదాస్, వైద్య రాజు పంతులు ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, గురుస్వామి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, గంగ నరేందర్, చక్రపాణి పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

మెదక్ అర్బన్, డిసెంబర్ 3 : జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద సూచనల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా న్యా యసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ నవీన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జితేందర్

బ్యాంక్ లావాదేవీలపై అవగాహన ఉండాలి

రామాయంపేట, డిసెంబర్ 7 : విద్యార్థులు చదువుతో పాటు వొకేషనల్ కోర్సులోని అసిస్టెంట్ షిప్ గ్రూప్‌లో శిక్షణను అలవర్చు కోవాలని రామాయంపేట స్టేట్ బ్యాంకు షీల్డ్ ఆఫీసర్ రమేశ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అశోక్‌గౌడ్ అన్నారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ కళాశాల వొకేషనల్ విద్యార్థులకు స్టేట్ బ్యాంకులో శిక్షణను అందించారు. బ్యాంకులో జరిగే లావాదేవీలపై దృష్టిపెట్టి బ్యాంకు ఉద్యోగులు ఏరకంగా ప్రజలకు, ఖాతాదారులకు సమాధానం, సమాచారం ఇస్తారో గ్రహించాలని తెలిపారు. ఈ ఆన్ జాబ్ శిక్షణలో పూర్తి అంశాలను నేర్చుకోవాలన్నారు.

శిక్షణలో విద్యార్థులు

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

మెదక్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : హెచ్ఐవీ మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని డీసీహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్ అన్నారు. వరల్డ్ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్ర దవాఖానలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో మొట్టమొదటి హెచ్ఐవీ కాన్పు చేశామని చెప్పారు. అప్పటి నుంచి హెచ్ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ, ఆప్యాయతతో ఆదరిస్తూ వారికి సేవలు అందిస్తున్నానని తెలిపారు. అనంతరం అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ నవీన్ మాట్లాడుతూ హెచ్ఐవీ ఉన్నవారు భయపడాల్సిన అవసరం లేదని వాళ్లందరికీ ప్రభుత్వం ఉచితంగా ఏఆర్‌టీ మందులు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పార్థసారథి, స్కోప్ ఎన్జీవో ప్రోగ్రాం డైరెక్టర్ ఉప్పలయ్య, ఐసీటీసీ సిబ్బంది కే గోపి, వై సుధాకర్,రాజేశ్వర్, లాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు, శ్రీకాంత్, అకౌంటెంట్ రమేశ్, నర్సాపూర్ కౌన్సిలర్ ధనశ్రీ, రవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, లెక్చరర్లు మల్లన్న, శ్రీనివాస్, అశోక్, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, స్కోప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

హుస్నాబాద్, డిసెంబర్ 3: అకాల వర్షం వల్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ అధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజుల తరబడి వడ్లను ఎండబెట్టుకొని ఇక కాంటా వేసే సమయంలో అకస్మాత్తుగా వర్షం పడిందని, దీని వల్ల వడ్లు తడిసి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎలాంటి నిబంధనలు పెట్టకుండా మద్దతు ధరతోనే కొనుగోళ్లు చేయాలని, లేకుంటే రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఐఈఆర్‌సీని తనిఖీ చేసిన న్యాయమూర్తి

మెదక్ అర్బన్,డిసెంబర్ 3: ఐఈఆర్‌సీలో ఉన్న పిల్లలకు సరైన సదుపాయాలు అందించాలని జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జితేందర్ అన్నారు. మంగళవారం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని స్టేడియం వద్ద ఉన్న ఐఈఆర్‌సీని తనిఖీ చేశారు.

ధాన్యం డబ్బులు జమ కాలేదు..

సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు

నర్సాపూర్, డిసెంబర్ 3 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి 25 రోజులు కావస్తున్నా నేటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేవని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్లు కొనుగోలు చేయడం మాత్రమే ప్రభుత్వం పని డబ్బులు జమచేయడం తమ పనికాదనట్లు అధికారుల నిర్లక్ష్యం కనపడుతుందని ఎద్దేవా చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని తూకం వేసి లారీలో రైస్ మిల్లులకు తరలించి 25 రోజులు అవుతున్నా రైతుల అకౌంట్లలో మాత్రం డబ్బులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న ఐకేపీ, సొసైటీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులందరి పరిస్థితి ఇలానే ఉందన్నారు. డబ్బులు ఎప్పుడొస్తాయని అధికారులను అడిగిన సరైన సమాధానం రాకపోవడంతో తీవ్ర ఆందోళనలో రైతులున్నారని, మళ్లీ నారు పోసే కాలం వచ్చినా చేతిలో రూపాయి లేక కనీసం విత్తనం సంచులను కూడా తెచ్చుకోలేని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తక్షణమే ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఒక నర్సాపూర్ మండలంలోనే వందల సంఖ్యలో రైతులు డబ్బులు రాక ఇబ్బందులు పడుతుంటే జిల్లా వ్యాప్తంగా ఇంకెంత మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారో అంచన వేయవచ్చని గుర్తుచేశారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు తక్షణమే వేయకపోతే రైతులందరితో రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు వెంకటయ్య, చంద్రయ్య, కొండయ్య, నిరంజన్‌గౌడ్, దయాకర్, నాగేశ్ గౌడ్ పాల్గొన్నారు.

రైతులతో కలిసి మాట్లాడుతున్న సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు

ప్రగతి ధర్మారంలో ముగిసిన కొనుగోళ్లు

రామాయంపేట, డిసెంబర్ 3 : రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ధాన్యం కొనుగోళ్లు ముగిశాయి. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.గ్రామంలో ధాన్యం పూర్తి కావడంతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చివరి లారీని నుంచి తరలించి ధాన్యం కొనగోళ్లు ముగించిట్లు తెలిపారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

పెద్దశంకరంపేట, డిసెంబర్ 3 : పెద్దశంకరంపేట పట్టణంలోని మాధవనగర్ కా